# ఆదర్శ్‌నగర్‌లో కలకలం

**- భర్త, పిల్లలతో గొడవపడి ఇల్లాలు అదృశ్యం**

**- వెతుకులాటలో పోలీసులు**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),మే9:** ఆదర్శ్ నగర్ కాలనీలో నివసించే సారంగ జమున (36) అదృశ్యం స్థానికంగా కలకలం రేపుతోంది.భర్త, పిల్లలతో జరిగిన చిన్నపాటి గొడవ చివరకు ఒక ఇల్లాలు ఇల్లు విడిచి వెళ్ళేలా చేసింది.ఈ కేసుకు సంబంధించిన కీలక వివరాలను ఉప్పల్ పోలీసులు మీడియాకు వివరించారు.

### అసలేం జరిగిందంటే..?:

ఉప్పల్ పోలీసుల విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం ప్రకారం..ఆదర్శ్ నగర్ లో నివాసం ఉంటున్న రాముడు,జమున దంపతుల మధ్య గత కొంతకాలంగా చిన్నపాటి గృహ కలహాలు నడుస్తున్నాయి.ఈ క్రమంలో ఈనెల 3వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో భర్త,పిల్లలతో



తీవ్రస్థాయిలో వాగ్వాదం జరిగింది.మనస్తాపానికి గురైన జమున ఆ ఆవేశంలోనే ఇల్లు వదిలి బయటకు వెళ్ళిపోయింది.సాయంత్రం దాటినా ఆమె ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన మొదలైంది.

### గాలింపు చర్యలు ముమ్మరం:

బాధితురాలు వెళ్ళిపోయిన వెంటనే బంధువులు, స్నేహితుల ఇళ్లలో వాకబు చేశారు.కానీ ఎక్కడా ఆమె జాడ దొరకలేదు.భర్త రాముడు ఇచ్చిన ఫిర్యాదుతో మేము కేసు నమోదు చేసి దర్యాప్తును వేగవంతం చేశాం అని ఉప్పల్ పోలీసులు తెలిపారు.ఫోన్ సిగ్నల్స్, పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు.చివరిసారిగా ఇంటి నుండి బయటకు వెళ్ళినప్పుడు జమున ధరించిన దుస్తులు, ఆమె ఆనవాళ్లను బట్టి గాలింపు చేపడుతున్నారు. ఎవరైనా ఈ మహిళను గుర్తుపడితే లేదా ఆమె గురించి ఎలాంటి సమాచారం తెలిసినా వెంటనే ఉప్పల్ పోలీసులకు ఫోన్ చేయాలి.సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాము అని ఉప్పల్ పోలీసులు స్పష్టం చేశారు. కుటుంబ కలహాల నేపథ్యంలో ఇల్లాలు అదృశ్యం కావడం కాలనీలో చర్చనీయాంశంగా మారింది.పోలీసులు ఈ కేసును ఛేదించే దిశగా అడుగులు వేస్తున్నారు.

# బాపూజీ నగర్ సిగ్నల్ వద్ద గ్రీన్ మాట్

**● ఏర్పాటు చేసిన దువ్వ వీర వెంకట రాజులు,దువ్వ రేవతి**





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** ఎండ తీవ్రతని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు కలిగించే ఉద్దేశం తో బాపూజీ నగర్ చౌరస్తా సిగ్నల్ పాయింట్ వద్ద గ్రీన్ మాట్ ఏర్పాటు చేశారు.కాజీపేట 47వ డివిజన్ కు చెందిన కాంగ్రెస్ నాయకులు దువ్వ వీర వెంకట రాజులు,హనుమకొండ జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు దువ్వ రేవతి లు గ్రీన్ మాట్ ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...సిగ్నల్ వద్ద గ్రీన్ మాట్ ఏర్పాటు చేయడం వలన రహదారి పై కొంత వేడి ప్రభావం తగ్గి ప్రయాణికులకు పాదచారులకు ఉపశమనం లభిస్తుందని తెలిపారు.ప్రయాణికులు, ప్రజలు ఎండాకాలంలో తగిన జాగ్రత్తలు పాటిస్తే ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. అనంతరం ఈ కార్యక్రమానికి సహకరించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు నాయని రాజేందర్ రెడ్డి,కాజీపేట ఏసిపి పింగిలి ప్రశాంత్ రెడ్డి,కాజీపేట సిఐ సుధాకర్ రెడ్డి,ఎస్సై సంపత్,కాజీపేట ట్రాఫిక్ సిఐ వెంకన్న,పోలీస్ సిబ్బందికి వీర వెంకట రాజులు రేవతి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా మైనారిటీ వైస్ చైర్మన్ ఎం.ఎ. షబ్బీర్ అరుణ్ బబ్లు సోను కార్తీక్ బబ్లు శంకర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.


# కూరపాటి వెంకట నారాయణకు శుభాకాంక్షలు తెలిపిన రైతు సంఘం నేతలు

**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** తెలంగాణ ఉద్యమ నేత ప్రొఫెసర్ కూరపాటి వెంకట నారాయణ తెలుగు అకాడమీ రాష్ట్ర చైర్మన్ గా నియమితులైన సందర్భంగా తెలంగాణ రైతు సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా కమిటీ నాయకులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఆయనకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రొఫెసర్ వెంకట్ నారాయణ విద్యారంగంలో వేలాది మంది విద్యార్థులను సామాజిక సేవకులుగా తీర్చిదిద్దారని కొనియాడారు.తెలంగాణ ఉద్యమంలో అలుపెరగని పోరాటం చేయడమే కాకుండా,రైతు సంఘం గౌరవ అధ్యక్షులుగా ఉంటూ



గ్రామస్థాయిలో రైతులను చైతన్యం చేస్తూ వారి హక్కుల కోసం నిరంతరం కృషి చేశారని గుర్తుచేశారు.ఆయన సేవలను గుర్తించి ఈ పదవికి ఎంపిక చేసినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు సోమ రామ్మూర్తి,రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య, హనుమకొండ జిల్లా కార్యదర్శి ఎండి.షేక్ హుస్సేన్, ఎ ఐ కే ఎఫ్ జిల్లా కమిటీ సభ్యులు ఐతం నగేష్,శివ తదితరులు పాల్గొన్నారు.

# సీతామహాలక్ష్మి సమక్షంలో వైభవంగా సతీష్ సౌమ్యల వివాహ మహోత్సవం




**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 9:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామానికి చెందిన కందిమల్ల లక్ష్మి వెంకన్న దంపతుల కుమారుడు సతీష్, జనగామ జిల్లా కొడకండ్ల మండలం ఏడునూతల గ్రామానికి చెందిన కోట శ్రీనివాస్ సరస్వతి దంపతుల కుమార్తె సౌమ్యల వివాహం శనివారం అత్యంత వైభవంగా జరిగింది. కొడకండ్ల మండలం వావిలాల పరిధిలోని శ్రీ ఆశా గార్డెన్స్‌లో వేదమంత్రాల నడుమ, బంధుమిత్రుల ఆశీస్సుల మధ్య ఈ వివాహ వేడుక ఘనంగా నిర్వహించారు.సాంప్రదాయ పద్ధతుల్లో జరిగిన ఈ వివాహ మహోత్సవానికి రెండు కుటుంబాల బంధువులు, స్నేహితులు, గ్రామ పెద్దలు పెద్ద ఎత్తున హాజరై వధూవరులకు ఆశీస్సులు అందించారు. మంగళ వాయిద్యాల నడుమ పెళ్లి మండపం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. నూతన దంపతులు సతీష్ సౌమ్యలు జీవితాంతం ఆనందంగా ఉండాలని అతిథులు ఆకాంక్షించారు.ఈ వేడుకకు మాజీ ఎమ్మెల్యే సతీమణి సీతామహాలక్ష్మి, నెల్లికుదురు మాజీ ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు, ఎర్రబెల్లిగూడెం ఎంపీటీసీ బత్తిని అనిల్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారు కుటుంబ సభ్యులను అభినందించి, దాంపత్య జీవితం సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు.

# షాద్‌నగర్ పట్టణంలో పలు శుభకార్యాలకు హాజరైన ముదిరాజ్ నాయకులు

**● మంగ మధు ముదిరాజ్ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం ● కిషన్ నగర్ గ్రామంలో ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం ● హాజరైన అంచరాములు ముదిరాజ్, అందే పైలయ్య, చింతగూడెం అంజయ్య, బైరమోని మహేష్,కుడుముల బాల్ రాజ్, తంగేడుపల్లి శంకర్**

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** షాద్ నగర్ పట్టణంలో పలు శుభకార్యాలకు మరియు నూతన కార్యాలయాల ప్రారంభోత్సవాలకు హాజరైన అంచ రాములు ముదిరాజ్ ముందుగా షాద్ నగర్ పట్టణంలోనీ మంగ మధు ముదిరాజ్ ఏర్పాటు చేసిన నూతన కార్యాలయానికి హాజరై తమ అభినందనలు తెలియజేశారు.అక్కడ జరిగిన పూజా కార్యక్రమంలో



పాల్గొని తీర్థప్రసాదాలు తీసుకొని మంగ మధు ముదిరాజ్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే కిషన్ నగర్ గ్రామంలో ఎడ్ల బుచ్చయ్య ముదిరాజ్ నిర్మించిన నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో పాల్గొని ఎడ్ల బుచ్చయ్య ముదిరాజ్ కు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. అక్కడ జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో అంచ రాములు ముదిరాజ్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పలువురు ముదిరాజ్‌శ్రీ లు సామాజిక ఆర్థిక రాజకీయ రంగాల్లో ఎంతో పూర్వ అభివృద్ధి సాధిస్తున్నారని ఒక్కొక్కరు ఒక్కొక్క రంగంలో నిష్ణాతులై పైకి ఎదుగుతూ అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకొని చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పలువురు ముదిరాజ్ లు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుడుముల బాల్ రాజ్ ముదిరాజ్,బైరమోని మహేష్ ముదిరాజ్, మంగ మధు ముదిరాజ్,అందే పైలయ్యా ముదిరాజ్, తంగేడుపల్లి శంకర్ ముదిరాజ్, చింతగూడెం అంజయ్య ముదిరాజ్ లు పాల్గొన్నారు.

# అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన నీలం షమీ రావు





**తొలి అక్షరం/హన్మకొండ ప్రతినిధి:** భద్రకాళీ దేవస్థానమును నీలం షమీ రావు, ఐ.ఏ.ఎస్., సెక్రెటరీ, మినిస్ట్రీ అఫ్ టెక్స్ టైల్,గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సందర్శించారు.ఆలయానికి విచ్చేసిన షమీ రావు కు ఆలయ ఈఓ రామల సునీత,ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు.షమీ రావు వెంట అనిల్ కుమార్,డైరెక్టర్,టెక్స్ టైల్ శశాంక్, ఎం.డి., టి.జి.ఐ.ఐ.సి తదితరులున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు.పూజానంతరం ఆలయ మహామండపంలో ప్రధానార్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యవమున అర్చకులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.అనంతరం ఇటీవలె నూతనంగా నియమించబడిన తెలంగాణా రాష్ట్ర బ్రాహ్మణ పరిషత్ చైర్మన్ బస్వరాజు శ్రీనివాస్ ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూజానంతరం ఆలయ మహామండపంలో మమదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్,మయూరి రామేశ్వర్రావు,మాజీ ధర్మకర్త అడ్లూరి శ్రీనాథ్ తదితరులున్నారు.

# క్రైస్తవ సమాజానికి అండగా కాంగ్రెస్..

**మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ లలో, కాలేజీల్లో అడ్మిషన్లు..**

**ఏటా వందమంది క్రైస్తవ విద్యార్థులకు స్కాలర్ షిప్ లు**

**చర్చిల పునరుద్ధరణకు నిధులు..**

**అసెంబ్లీ పరిధిలోని క్రైస్తవ నాయకుల కృతజ్ఞతలు**

**హెచ్ఎండిఏ పరిధిలో స్మశాన వాటికలు కేటాయించండి**

**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** క్రైస్తవ సమాజానికి కాంగ్రెస్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని, క్రైస్తవ సమాజం కూడా కాంగ్రెస్ పార్టీకి నిరంతరం మద్దతుగా ఉంటుందని షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలోని క్రైస్తవ సమాజం పాస్టర్లు, నాయకులు ప్రకటించారు. శనివారం ఈ మేరకు ప్రకటన విడుదల చేస్తూ ఇటీవల ముగిసిన అసెంబ్లీ, లోక్ సభ ,సర్పంచ్ ఎన్నికల్లో ఉప ఎన్నికల్లో క్రైస్తవ సమాజం కాంగ్రెస్ కు అండగా ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో విద్యార్థులకు అడ్మిషన్లు ఇప్పించడంతోపాటు, ప్రతి ఏడాది వంద మంది క్రైస్తవ విద్యార్థులకు 20 లక్షల సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ ను అందజేస్తుందని వెల్లడించారు. అదేవిధంగా చర్చల నిర్మాణం, పునరుద్ధరణ కోసం నిధులు కేటాయించిందని అన్నారు. క్రైస్తవ మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లను కూడా అందజేసింది అన్నారు. క్రిస్మస్ వేడుకలకు కూడా నిదుర కేటాయింపు జరిగిందని




వెల్లడించారు. క్రైస్తవులలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించిందని వెల్లడించారు. అందుకే ఈ నేపథ్యంలో క్రైస్తవుల కోసం స్మశాన వాటికలు కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరుతున్నామని వెల్లడించారు. పరిధిలో క్రిస్టియన్లకు స్మశాన వాటికల అవసరం ఉందని, ఈ క్రమంలో హెచ్ఎంటిగా పరిధిలో తూర్పు ,పశ్చిమ, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో 10 ఎకరాల చొప్పున స్థలం కేటాయించాలని కోరారు. స్మశాన వాటికలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు వెల్లడించారు. ఈ ఒక్క అవకాశాన్ని కల్పిస్తే పార్టీకి ఎప్పటికీ రుణపడి ఉంటామని ఈ సందర్భంగా వెల్లడించారు.

## భద్రకాళి ట్యాంక్ బండ్‌ని సందర్శించిన నెక్కొండ సర్పంచులు




**తొలి అక్షరం /నెక్కొండ మే 9:** వరంగల్ జిల్లా లేకుండా మండల కేంద్రం నుండి వివిధ గ్రామాల సర్పంచ్ లు వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారి ఆశీస్సులతో భద్రకాళి చెరువు మరియు భద్రకాళి ట్యాంక్ బండ్లు సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్లు బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్, పిట్టకల్ బోర్డు తండా బాదావత్ సూర్య భాయ్, లావుడియా తండా సర్పంచ్ సామ్య నాయక్ మరియు బంజరపల్లి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎర్ర రాజు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బంజరపల్లి సర్పంచ్ భూక్య రమేష్ రాథోడ్



**తొలి అక్షరం /నెక్కొండ మే 9:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని బంజరుపల్లి గ్రామ వాస్తవ్యులైన ఐదో వార్డ్ మెంబర్ మంద ఉప్ప స్వామి సోదరుడు మంద బాబు ఏఎస్ ఐ -వసంత ద్వితీయ కుమార్తె త్రివేణి అరవింద్ వివాహ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలియజేసిన సర్పంచ్ రమేష్ రాథోడ్.ఈ కార్యక్రమంలో బంజరుపల్లి ఉపసర్పంచ్ ఎర్ర సుజాత రాజు, మంద రాజు, సతీష్ సోనీ, లావుడ్య వగ్య నాయక్ తండ సర్పంచ్ బాజు మిట్టు, పిట్ట కలబోర్డు తండ సర్పంచ్ తండాసూర్య భాయ్, పత్తిపాక సర్పంచ్ సామ్య నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## హైదరాబాదులో బిజెపి సభను విజయవంతం చేయాలి: ఏల చంద్రశేఖర్



**తొలి అక్షరం/వలిగొండ, మే 09:** హైదరాబాదుకు నరేంద్ర మోడీ, వస్తున్నందున బిజెపి బహిరంగ సభను విజయవంతం చేయాలని అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు, ఆదివారం రోజున, పునః ప్రారంభం చేస్తున్న సందర్భంగా, వలిగొండ మండల ప్రజలు, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, ప్రజలకు పిలుపునిచ్చారు, రాబోయే రోజులలో, తెలంగాణ గడ్డపైన బీజేపీ జెండా ఎగరవేయాలని, బిజెపి రాష్ట్ర నాయకులు, ఏల చంద్రశేఖర్ పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు, నాయకులు పార్టీ కార్యకర్తలు బూతు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో నీటిపారుదల శాఖ సమావేశం.. ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగం




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా షాద్‌నగర్ ఎంపిడిఓ సమావేశ మందిరంలో నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రైతు వారం కార్యక్రమం నిర్వహించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్, కొందుర్గ్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు కొమ్ము కృష్ణ, చంద్ర శేఖర్, కౌన్సిలర్లు పెంటయ్య, మురళీమోహన్ (అప్పి), రాజు నాయక్, దిలీప్, నరేష్, కొప్పునూరి ప్రవీణ్, ముబ్రరక్ అలీ ఖాన్, చందు లాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి



**తొలి అక్షరం /నెక్కొండ మే 9:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మడిపల్లి తండాకి చెందిన బానోత్ దామోదర్ కావ్య ల వివాహ రిసెప్షన్ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్య తిరుమల్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదటి శ్రీనివాస్, ఆవుల శ్రీనివాస్ చల్లా శ్రీపాల్ రెడ్డి,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ మండల కోశాధికారి కె.వి సుబ్బారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు అంగోత్ వినోద్ లోకనాయక్,పానుగంటి అశోక్ మాలు నాయక్ కునుసోత్ శ్రీను దేవేందర్ బాలాజీ తులసిరామ్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## నూతన ఇందిరమ్మ ఇల్లుని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి




**తొలి అక్షరం /నెక్కొండ మే 9:**వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని మడిపల్లి తండ కి చెందిన గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ వెంకన్న నూతనంగా నిర్మించుకున్న ఇందిరమ్మ ఇల్లుని ప్రారంభించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్,జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లావుడ్య తిరుమల్,వర్కింగ్ ప్రెసిడెంట్ మదాటి శ్రీనివాస్ ఆవుల శ్రీనివాస్,చల్లా శ్రీపాల్ రెడ్డి,నర్సంపేట కోర్టు ఏజీపీ అడ్వకేట్ బండి శివకుమార్ మండల కోశాధికారి కె.వి సుబ్బారెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి వివిధ గ్రామాల సర్పంచ్ లు అంగోత్ వినోద్,పానుగంటి అశోక్,బాలాజీ తులసి రామ్ పాల్గొన్నారు.

## నిరుద్యోగులకు అండగా కుంభం కీర్తి రెడ్డి

**• నిరుద్యోగులకు ఉద్యోగ కల్పనే మా ధ్యేయం**




**తొలి అక్షరం/వలిగొండ, మే 09:**
కుంభం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని న్యూ డైమెన్షన్ స్కూల్‌లో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా కార్యక్రమానికి నిరుద్యోగ యువత నుంచి విశేష స్పందన లభిస్తోంది.గౌరవ భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి నిన్న జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఇప్పటి వరకు 2600 పైచిలుకు మంది అభ్యర్థులు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్నారు.అందులో ఇప్పటికే 1800 మందికి స్క్రీనింగ్ నిర్వహించి టోకెన్ కేటాయింపు చేయడం జరిగింది.రేపు వివిధ ప్రముఖ కంపెనీల ప్రతినిధులు నిర్వహించే ఇంటర్వ్యూల అనంతరం ఎంపికైన అభ్యర్థులకు గౌరవ ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్వయంగా నియామక పత్రాలు అందజేయనున్నారు.ఈ మెగా జాబ్ మేళా ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం లక్ష్యంగా కుంభం ఫౌండేషన్ కృషి చేస్తోందని నిర్వాహకులు తెలిపారు.
పెద్ద నాగారంలో సీసీ కెమెరాల ఏర్పాటు

## గ్రామ భద్రతకు టేకుల యాదగిరి రెడ్డి అండ: ఎస్సై బానోత్ వెంకన్న



**తొలి అక్షరం/నర్సింహులపేట మే 9:** నర్సింహులపేట మండలం పెద్ద నాగారం గ్రామంలో గ్రామ భద్రతను మరింత పటిష్ఠం చేయాలనే లక్ష్యంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో శాంతిభద్రతలు కాపాడడం, అనుమానాస్పద వ్యక్తుల కదలికలను గుర్తించడం, నేరాలను అరికట్టడం కోసం ఈ సీసీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని పోలీసులు తెలిపారు. గ్రామ ప్రజల విజ్ఞప్తిని స్వీకరించిన తొర్రూర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ టేకుల యాదగిరి రెడ్డి వెంటనే స్పందించి పోలీసు శాఖకు సీసీ కెమెరాలను అందజేయడం గ్రామస్థుల ప్రశంసలు అందుకుంది.ఈ సందర్భంగా ఎస్సై బానోత్ వెంకన్న మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు అవసరమని, ఇవి గ్రామ ప్రజలకు రక్షణ కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. గ్రామంలో జరిగే ప్రతి కదలికపై నిఘా ఉండటంతో దొంగతనాలు, గొడవలు వంటి సంఘటనలను ముందుగానే అరికట్టే అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రామ ప్రజలు కూడా పోలీసులకు సహకరిస్తూ గ్రామ భద్రతకు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.కార్యక్రమంలో పీఎస్ఎస్ వైస్ చైర్మన్ బొబ్బ సంజీవరెడ్డి, వార్డు సభ్యుడు మందుల పరుశురాములు, మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి, సప్పిడి వెంకట్ రెడ్డి, చిలమల వెంకన్న, అర్రపల్లి శ్యామ్, గ్రామ పెద్దలు, యువకులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. గ్రామ అభివృద్ధి మరియు భద్రత విషయంలో అందరూ కలిసికట్టుగా ముందుకు రావడం అభినందనీయమని పలువురు గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మళ్లీ బాధ్యతలు చేపట్టిన పీఏసీఎస్ వైస్ చైర్మన్‌గా బొబ్బ సంజీవరెడ్డి

**• కాంగ్రెస్ నాయకుల ఘన సన్మానం**



**తొలి అక్షరం/నర్సింహులపేట, మే 9:** నర్సింహులపేట మండలంలోని పెద్ద నాగారం గ్రామానికి చెందిన బొబ్బ సంజీవరెడ్డి పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం) వైస్ చైర్మన్‌గా తిరిగి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా పెద్ద నాగారం గ్రామంలోని ఆయన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. రైతుల సంక్షేమం, సహకార సంఘ అభివృద్ధికి సంజీవరెడ్డి కృషి చేయాలని ఆకాంక్షించారు.బొబ్బ సంజీవరెడ్డి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి మరోసారి బాధ్యతలు అప్పగించిన సహకార సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రైతుల సమస్యల పరిష్కారానికి, సంఘ పురోగతికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూర్ మార్కెట్ మాజీ చైర్మన్ టేకుల యాదగిరి రెడ్డి కాంగ్రెస్ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి గ్రామ కాంగ్రెస్ నాయకులు సప్పిడి వెంకట్ రెడ్డి వార్డ్ మెంబర్ మందుల పరశురాములు చలమల వెంకన్న చలమల నరేష్, మార్క్ వెంకన్న పర్వపల్లి శ్యామ్ బాణాల వెంకన్న సహకార సంఘ సభ్యులు, అభిమానులు పాల్గొన్నారు.

## చించోడ్‌లో చిన్నాటి స్నేహం.. బాలరాజుకి మిత్రుల పరామర్శ



**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** కాలు ఫ్రాక్చర్‌తో ఇంట్లో ఉన్న చిన్నాటి స్నేహితుడు పండుగ బాలరాజు గారిని వారి మిత్రులు పరామర్శించారు. వడ్ల రమేశ్ (చారి రంగస్థల నటుడు), ఇబ్రహీం, నర్సింహు ఎల్ ఐ సి, నర్సింహు గౌడ్, రత్నమాల గారు కలిసి వచ్చి, ఆరోగ్యం గురించి ఆరా తీశారు.పాత జ్ఞాపకాలు నెమరవేసుకుంటూ, నవ్వుతూ ముచ్చటించుకుని ఆనందంగా గడిపారు. “కష్టకాలంలో స్నేహితుల పలకరింపు కొండంత ధైర్యం ఇస్తుంది“ అని బాలరాజు గారు తెలిపారు.ఈ పరామర్శ స్నేహబంధం లోతును చాటింది. కష్టసుఖాల్లో తోడుగా నిలిచే మిత్రత్వం నిజమైనదని నిరూపించారు. బాలరాజు త్వరగా కోలుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## భూక్య మంగ్య నాయక్‌ను పరామర్శించిన నెల్లికుదురు కాంగ్రెస్ నాయకులు

**• నిమ్స్ ఆసుపత్రిలో ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న సర్పంచులు, ప్రజాప్రతినిధులు • మండల రాజకీయాలు, గ్రామాభివృద్ధిపై ఎమ్మెల్యే డా. మురళి నాయక్‌తో కీలక చర్చలు**



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 9:** మహబూబాబాద్ ఎమ్మెల్యే డా. మురళి నాయక్ తండ్రి భూక్య మంగ్య నాయక్ ఇటీవల అస్వస్థతకు గురై హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నేపథ్యంలో, నెల్లికుదురు మండల కాంగ్రెస్ పార్టీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మండల నాయకులు ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళి నాయక్‌తో నెల్లికుదురు మండల రాజకీయ పరిస్థితులు, కాంగ్రెస్ పార్టీ బలోపేతం, గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం తదితర అంశాలపై నాయకులు సుదీర్ఘంగా చర్చించారు. గ్రామ స్థాయి నుంచే పార్టీని మరింత బలోపేతం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా సేవలు అందించాలని నాయకులు సూచించారు.అనంతరం ఎమ్మెల్యే డా. మురళి నాయక్ మాట్లాడుతూ, నెల్లికుదురు మండలంలోని ప్రతి గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. తాగునీరు, రహదారులు, విద్య, వైద్యం వంటి ప్రాథమిక సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నెల్లికుదురు మండల కాంగ్రెస్ సర్పంచులు పులి వెంకన్న, అశోక్, అమృ, ఏకాంతం, ప్రశాంత్, నాగరాజు, రామ్ సింగ్, ఆనంద్, మధు, వీరన్న, వాసు, సోమన్న, శ్రీనివాస్, భాస్కర్, మాజీ డీసీసీ ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, రాజు యాదవ్, ఆకుతోట సతీష్, చీకటి జగదీష్ తదితర మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రామికులారా మీ హక్కులు, రక్షణలు తెలుసుకోండి

**శ్రామికులకు వారి హక్కులపై, రక్షణల పై అవగాహన కల్పించిన షాద్ నగర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి**





**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** సమాజంలో ఎవరికి పట్టని జీవితాలు అడ్డ మీది శ్రామికులవి. వారు ఎనిమిది పది గంటలు పని చేస్తేనే ఐదు వేళ్ళు నోటిలోకి వెళ్తాయి.వారికి ఏం హక్కులు, రక్షణలు ఉన్నాయో కూడా తెలియని పరిస్థితి. ఇలాంటి నేపథ్యంలో అర్థశాస్త్ర అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సామ రవీందర్ రెడ్డి సమయం కేటాయించి షాద్ నగర్ లోని కార్మిక అడ్డా లో కార్మికులకు ఉండే హక్కులు,రక్షణలు వారికి ప్రభుత్వం కల్పించే పథకాలు వివరించాడు.సమాజం మనకేమిచ్చిందని కాదు మనం సమాజానికి ఏమి చేస్తున్నాం అనేది ఒక నైతిక బాధ్యతను తెలియజేస్తుందని తెలిపిన డాక్టర్ రవీందర్ రెడ్డి. ప్రస్తుతం ప్రభుత్వ డిగ్రీ కళాశాల శంషాబాద్ లో పనిచేస్తున్న షాద్నగర్ కు చెందిన డాక్టర్ రవీందర్ రెడ్డి తనవంతు నైతిక, సామాజిక బాధ్యతగా ఎలాంటి లాభాపేక్ష లేకుండా తన వంతు సహాయంగా సమాజంలోని కష్టజీవుల కు ఎంతో కొంత మేలు చేద్దామని స్థానిక బస్టాండ్ ఎదురుగా ఉన్న అడ్డ మీద శ్రామికులకు వారి హక్కుల పై ,రక్షణల పట్ల అవగాహన కల్పించడం జరిగింది. వారికి వారి హక్కులు రక్షణలు వివరిస్తూ18-60 సంవత్సరాలు లోపు ఉన్న కార్మికులు ఎవరైతే గత 12 నెలల్లో 90 రోజులు తక్కువగాని విధంగా భవన లేదా ఇతర నిర్మాణ పనుల్లో నియమించబడి నట్లయితే అతనికి కొన్ని సంక్షేమ , రక్షణ పథకాలు ఉంటాయి. కార్మిక నమోదును సక్రమంగా చేసినట్లయితే అర్హతలు ఉన్నవారికి వివాహ బహుమతి పదివేల రూపాయలు అందించబడుతుంది. మహిళా కార్మికులు ప్రసవానికి 20వేల రూపాయల చొప్పున పొందే హక్కు ఉంటుంది. ప్రాణాంతక ప్రమాదాలకు గురైనప్పుడు, మరణించినా లేదా గాయాలతో మరణించినా ఐదు లక్షల పరిహారం పొందవచ్చు. నమోదైన నిర్మాణరంగ కార్మికులకు ప్రమాద బీమాగా మూడు లక్షల రూపాయల వరకు కవరేజ్ ఉంటుంది. శాశ్వత అంగవైకల్యం పొందిన వారికి 3 లక్షల రూపాయల ఆర్థిక సాయం ఉంటుంది సాధారణ మరణానికి గురైతే ఆ నిర్మాణరంగ కార్మికుల యొక్క కుటుంబ సభ్యులు 60 వేల రూపాయలకు అర్హులు. ప్రమాదము లేదా వ్యాధి కారణంగా ఐదు లేదా అంతకంటే ఎక్కువ రోజులు ఆస్పత్రిలో ఉంటే వారికి రోజుకు 200 రూపాయలు చొప్పున 3000 దాటకుండా ఆర్థిక సాయం కూడా పొందవచ్చు. ఇవే కాకుండా వృత్తి నైపుణ్యాల శిక్షణ, కార్మిక వారసులకు వృత్తి శిక్షణ కార్యక్రమాలు కూడా అందిస్తారు. ఇంకా అనేక సహాయ సౌకర్యాలు నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం వారు అందిస్తున్నారు. ఇలాంటి మరెన్నో సేవలు పొందడం కోసం స్థానిక లేబర్ కార్యాలయంలో సంప్రదించవచ్చు . ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ మండలి వారు రాష్ట్ర కార్మిక శాఖ వారు పర్యవేక్షిస్తారు ఈ సౌకర్యాలు మొత్తం పొందడం కోసం కార్మికులు స్థానిక లేబర్ కార్యాలయానికి వెళ్లాలని డాక్టర్ రవీందర్ రెడ్డి సూచించారు. ఈ సందర్భంగా కొంతమంది స్టామికులు మాట్లాడుతూ మాకు లేబర్ కార్డు ఉన్నప్పటికీ మాకు ఎలాంటి సహాయ సహకారాలు అందడం లేదని వాపోయారు. అలాగే కార్మికులకు ఏదైనా న్యాయ సహాయం అవసరమైతే తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా సాధికార సంస్థ గేట్ నెంబర్ 2 హైకోర్టు భవనం హైదరాబాదులో ఉచితంగా న్యాయ సేవ కూడా పొందవచ్చు అని డాక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ఇతను మాట్లాడుతూ ఎంతోమంది కార్మికులు తన యొక్క హక్కులు, రక్షణలో తెలియకుండానే తమ యొక్క జీవితాన్ని శ్రమకు త్యాగం చేస్తున్నారు. అలాంటి వ్యక్తులకు మన కనీసం నా నైతిక, సామాజిక బాధ్యతగా వారికి ఉన్న హక్కులు బాధ్యతలు చెప్తే కొద్దిమందికైనా ఉపయోగపడితే వారి జీవితాల్లో కొంత భరోసా కలిగిస్తున్న నే నమ్మకం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. తనకు అవకాశం ఉన్న ప్రతి అంశంలో తన వంతుగా నైతిక ,సామాజిక బాధ్యత నిర్వహిస్తానని డాక్టర్ రవీందర్ రెడ్డి పేర్కొన్నాడు.

# హెచ్ఎండిఏ పరిధిలో క్రైస్తవుల సమాధుల కోసం పది ఎకరాల భూమి కేటాయించాలి

**క్రైస్తవుల అభివృద్ధికి కృషి చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు**

**షాద్‌నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చించొడ్ దేవదాసు**




**తొలి అక్షరం/షాద్ నగర్, మే 09:** హెచ్ఎండిఏ పరిధిలో క్రైస్తవుల సమాధుల కోసం పది ఎకరాల భూమి కేటాయించాలని, క్రైస్తవ అభివృద్ధి కోసం మైనార్టీ పాఠశాలలో ప్రభుత్వం ఏర్పాటు చేసిందని షాద్ నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చించొడ్ దేవదాసు అన్నారు. శనివారం నాడు షాద్ నగర్ పట్టణంలోని పెన్షనర్స్ భవన్ లో షాద్నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా షాద్నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చించోడు దేవదాసు మాట్లాడుతూ క్రైస్తవుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి క్రైస్తవ సమాజం రుణపడి ఉంటుందని వివరించారు.ఏటా వందమంది క్రైస్తవ విద్యార్థులకు 20 లక్షల ఓవర్సీస్ స్కాలర్షిప్ ఇచ్చి విదేశాలకు పంపించడం ఎంతో అభినందనీయమని, కానీ కొంతమంది విద్యార్థులకు అర్హత ఉన్న స్కాలర్షిప్లు అందడం లేదని వివరించారు. కాబట్టి ప్రభుత్వం అర్హత కలిగిన విద్యార్థులందరికీ స్కాలర్షిప్ ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అంతేకాకుండా చర్చిల నిర్మాణం కోసం ప్రభుత్వం నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అనంతరం ఫాదర్ ఆఫ్ షాద్ నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జోసఫ్ అంజన్న మాట్లాడుతూ ఇటీవల జరిగిన సర్పంచ్ కౌన్సిలర్ ఎన్నికలలో క్రైస్తవులంతా కాంగ్రెస్ పార్టీ నాయకులకే మద్దతు తెలిపారని అన్నారు కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా క్రైస్తవులను ఆదరించాలని వివరించారు. అంతేకాకుండా క్రైస్తవ మహిళల కోసం కోసం నియోజకవర్గంలో 50 మందికి కుట్టుమిషన్లు ఇచ్చారని అంతేకాకుండా క్రైస్తవుల సమాధుల స్థలం కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం లో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ చేస్తున్న కృషి మరువలేనిదని తెలిపారు. క్రైస్తవులలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాలకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించిందని వెల్లడించారు. క్రైస్తవులందరినీ దృష్టిలో ఉంచుకొని వారికోసం హెచ్ఎండిఏ పరిధిలో పది ఎకరాల భూమిని ప్రభుత్వం మంజూరు చేయాలని వివరించారు.షాద్ నగర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కో ఆర్డినేటర్ రవితేజ,షాద్ నగర్ పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎన్ పీటర్, గౌరవ అధ్యక్షులు సామెల్, కార్యదర్శి వై లక్ష్మయ్య, కోశాధికారి మురళీకృష్ణ,ఫరూఖ్ నగర్ మండల అధ్యక్షులు మల్లేష్, కేశంపేట మండల అధ్యక్షులు కృష్ణయ్య, కొత్తూరు మండల అధ్యక్షులు దయనందం, నందిగామ మండల అధ్యక్షులు రఫాయెలు, చౌదరి గూడ మండల అధ్యక్షులు మాణిక్యరావు, కొందుర్గు మండల అధ్యక్షులు దేవదాసు, పి జాన్,జోసఫ్ ఫ్రాంక్లిన్,ఏడీ ఎబినేజర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న గంట సంజీవరెడ్డి అల్లం రమా నాగేశ్వరరావు

**పేదల సొంతింటి కలను నిజం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**ప్రతి కుటుంబం సంతోషంగా ఉండేలా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తాం**





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 9:** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డు లక్ష్మీనగర్‌కు చెందిన తుర్క రాధమ్మ నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ అల్లం రమా-నాగేశ్వరరావు రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. అనంతరం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా గంట సంజీవరెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు సొంతింటి కల నెరవేర్చడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అనేక కుటుంబాలు గౌరవప్రదమైన జీవనం గడుపుతున్నాయని అన్నారు. ప్రజలకు అవసరమైన ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు.డాక్టర్ అల్లం రమా-నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని అన్నారు. కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజల ఆశీర్వాదాలతో మరింత సేవ చేయడానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, జిల్లా ట్రాన్స్‌పోర్ట్ అథారిటీ సభ్యులు రావుల మురళి, కౌన్సిలర్లు ధారావత్ కిషోర్, వీరేష్ యాదవ్, బండి సుజాత ప్రభాకర్, శ్రీరామ్ కిరణ్, వెంకన్న, స్థానికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వేసవి శిబిరంలో విద్యార్థులకు పోషకాహారంగా రాగిజావ పంపిణీ

- ఎండల తీవ్రతలో చిన్నారుల ఆరోగ్యానికి అండగా ఏఎన్ఎం కవిత సేవలు
- సేవాభావంతో ముందుకొచ్చిన వైద్య సిబ్బందిని అభినందించిన గ్రామ పెద్దలు



**తొలి అక్షరం/ఇనుగుర్తి మే 9:** మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరంలో విద్యార్థులకు శనివారం స్థానిక పీహెచ్‌సీ ఏఎన్ఎం పొన్నం కవిత రాగిజావ పంపిణీ చేశారు. వందేమాతరం ఫౌండేషన్, ఎన్ఎఫ్ హెచ్సి, వీఈడీసీ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం కొనసాగుతోంది.ఈ కార్యక్రమంలో దిశ కమిటీ సభ్యులు గుజ్జునూరి బాబురావు, విద్యాభివృద్ధి కమిటీ చైర్మన్ దార్ల రామ్మూర్తి, కోమటిపల్లి మాజీ సర్పంచ్ నీలం యాకయ్య, విద్యాపురం నాగేశ్వరరావు తదితరులు పాల్గొని విద్యార్థులకు రాగిజావ అందజేశారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ.. ప్రస్తుత ఎండల తీవ్రతలో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోషకాహారమైన రాగిజావను అందించడం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. ఏఎన్ఎం కవిత సేవాభావంతో ముందుకు వచ్చి విద్యార్థుల పట్ల చూపుతున్న శ్రద్ధ ఇతరులకు ఆదర్శంగా నిలుస్తుందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బేతమల్ల చంద్రయ్య, బూర రజినీకాంత్, ఏఎన్ఎం అల్లిక, ఆశా కార్యకర్తలు శ్రీలత, రాధ తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణ కొత్తపల్లిలో నిఘా నేత్రాల వెలుగు అభివృద్ధి భద్రతే లక్ష్యం

- సర్పంచి డాక్టర్ చిర్ర యాకాంతం గౌడ్
- గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దే దిశగా సీసీ కెమెరాల ఏర్పాటు
- అసాంఘిక కార్యకలాపాలకు చెక్ పెట్టనున్న నిఘా వ్యవస్థ



**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో సాంబ మే 9:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ గ్రామంగా నిలబెట్టేందుకు తాము నిరంతరం కృషి చేస్తున్నామని సర్పంచి డాక్టర్ చిర్ర యాకాంతం గౌడ్ తెలిపారు. గ్రామ ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం గ్రామంలోని ప్రధాన రహదారిపై ఆధునిక సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. శనివారం వార్డు సభ్యులు, గ్రామస్తులతో కలిసి గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేసిన నిఘా కెమెరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సర్పంచి మాట్లాడుతూ.. త్వరలోనే గ్రామంలోని మరో ఏడు కీలక ప్రాంతాల్లో కూడా సీసీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో అపరిచిత వ్యక్తుల సంచారం, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా పెంచేందుకు ఈ వ్యవస్థ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. గ్రామ భద్రతకు ఇది ఒక కీలక అడుగుగా నిలుస్తుందని ఆయన అన్నారు.అంతేకాకుండా రహదారులపై జరిగే ప్రమాదాలు, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని గుర్తించడంలో సీసీ ఫుటేజ్ కీలకంగా మారుతుందని వివరించారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని సర్పంచి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు బొల్లు మురళి, జెల్ల పరుశరాములు, నాయకులు షేక్ అజీమ్, వేములకొండ ఉమేష్, కారం ప్రశాంత్, తాళ్ల రాంరెడ్డి, బొమ్మనబోయిన వీరన్న, బొల్లు అశోక్, జెల్ల సోమయ్య, బెజ్జం రవి, పిడుగు యాదగిరి, గుగులోతు సర్వన్, ఆశోద ప్రవీణ్, విష్ణు, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**తొలి అక్షరం/రామన్నపేట మే 9:** రామన్నపేట పట్టణానికి చెందిన కొమ్ము విజయలక్ష్మి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపినారు. రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన బంగారుగల్ల శంకరమ్మ కుమారుడి వివాహానికి హాజరై ఆశీర్వదించారు.రామన్నపేట పట్టణానికి చెందిన కొంగరి జంగయ్య కుమారై వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన గర్దాస్ విక్రమ్



**తొలి అక్షరం/రామన్నపేట మే 9:** రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందినలిబోనగిరి మంగమ్మ -దాస్ కుమారుడు రజిని -సవిత రిసెప్షన్ లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వధించి శుభాకాంక్షలు తెలియచేసినసర్పంచ్ గర్దాస్ విక్రమ్ ఈ కార్యక్రమంలో మందడి విద్యాసాగర్ రెడ్డి మాజీ ఏఎంసి డైరెక్టర్, యువనాయకులు సింగణబోయిన గణేష్ యాదవ్, సింగణబోయిన జంగయ్య మాజీ ఉపసర్పంచ్,గర్దాస్ వెంకటేష్ మాజీ ఉపసర్పంచ్,మంటి లింగస్వామి, ఈర్లపల్లి రమేష్,నక్క వెంకటేష్,బొల్ల నర్సింహా, రాజన్నగారి మురళి,బొల్ల నాగరాజు, బొల్ల మచ్చి, నీరుడు వెంకటేష్,నీరుడు నరేష్, బాజ నరేందర్,మాధం నగేష్,మేకల నరేందర్,కోడితం లింగయ్య, గర్దాస్ సాయి తదితరులు పాల్గొన్నారు

